# BOARD OF INTERMEDIATE EDUCATION (AP)

## HALF YEARLY EXAMINATIONS - 2021

## JUNIOR INTER BOTANY

### MODEL PAPER - 2 (Telugu Version)

**Time: 3 Hours** **Max.Marks: 60**

### సెక్షన్ – A

**సూచనలు: i) అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు.** **10 × 2 = 20**

**ii) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**iii) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.**

1. పెరుగుదల అంటే ఏమిటి? జీవులు, నిర్జీవుల పెరుగుదల మధ్య తేడా ఏమిటి?
2. సిస్టమాటిక్ అంటే ఏమిటి?
3. వైరాయిడ్‌లు, వైరస్‌లకు మధ్య తేడాలు తెలపండి.
4. మొక్కలు స్వయం పోషితాలు. పాక్షికంగా పరపోషితాలైన కొన్ని మొక్కలను తెలపండి.
5. మైకోప్లాస్మా కలిగించే రెండు వ్యాధులను తెలపండి.
6. వృక్ష వర్గీకరణ శాస్త్రాభివృద్ధికి కరోలస్ వాన్ లిన్నెయస్ చేసిన కృషి ఏమిటి?
7. కణాన్ని కనుక్కున్నవారెవరు? ఆయన రచించిన పుస్తకం పేరేమిటి?
8. పురావృక్ష శాస్త్రం అంటే ఏమిటి? దాని ఉపయోగాన్ని తెలపండి.
9. ఫిగ్ వృక్షాల్లో ఏ పుష్ప విన్యాసం కనిపిస్తుంది? బ్లాస్టోఫాగా కీటకం ఆ పుష్ప విన్యాసాన్ని ఎందుకు చేరుతుంది?
10. బఠానీ మొక్కలో ఆకర్షణ పత్రాలు ఏ విధంగా అమరి ఉంటాయి? అలాంటి అమరికను ఏమంటారు?

### సెక్షన్ – B

**సూచనలు: i) స్వల్ప సమాధాన ప్రశ్నలు.** **6 × 4 = 24**

**ii) ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**iii) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.**

11. ఆత్మపరాగ సంపర్కాన్ని నిరోధించడానికి ఒక వికసించే ద్విలింగ పుష్పం ఏర్పరచుకున్న అనుకూలనాల్లో మూడింటి గురించి రాయండి.
12. వివిధ రకాల అండాల గురించి క్లుప్తంగా రాయండి.
13. శైవలాలు, బ్రయోఫైటా మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను వివరించండి.
14. ఎరుపు, గోధుమ వర్ణ శైవలాల మధ్య తేడాలను తెలపండి.
15. మన దైనందిన జీవితంలో శిలీంధ్రాల పాత్ర గురించి రాయండి.
16. డైనోఫ్లాజెల్లేట్‌ల గురించి క్లుప్తంగా తెలపండి.
17. కిందివాటి పటాలు గీసి భాగాలు గుర్తించండి.

    ఎ) లివర్‌వర్ట్ స్త్రీ పురుష థాలస్    బి) ఫ్యునేరియా మొక్క సంయోగ బీజదం సిద్ధ బీజదం
18. విపుంసీకరణ అంటే ఏమిటి? మొక్కల ప్రజనన కర్త ఎప్పుడు ఈ పద్ధతిని ఉపయోగిస్తాడు? ఎందుకు?

## సెక్షన్ - C

సూచనలు: **i)** దీర్ఘ సమాధాన ప్రశ్నలు. **2 × 8 = 16**

**ii)** ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**iii)** ప్రతి ప్రశ్నకు ఎనిమిది మార్కులు.

**19.** ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.

**20.** సూక్ష్మ సిద్ధ బీజాశయ పటం గీసి దాన్ని ఆవరించిన కుడ్య పొరలను గుర్తించండి. కుడ్య పొరల గురించి క్లుప్తంగా రాయండి.

**21.** వివిధ రకాల మద్యాభిసార పుష్ప విన్యాసాలను వివరించండి.

రచయిత: డాక్టర్ టి.విజయలక్ష్మి